ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -26 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం09 జనవరి 2026

## జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్


**కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల**

**ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు పక్రియ**



**న్యూఢిల్లీజనవరి 8 ఆంధ్ర ప్రగతి**

దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జనగణన తొలి దశగా ఇళ్ల గణన పక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై.. సెప్టెంబర్ 30వ తేదీతో ఈ పక్రియ ముగియనుంది. దేశంలోని ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం 30 రోజులపాటు ఈ పక్రియను నిర్వహించనుంది. హౌస్ లిస్టింగ్‌లో భాగంగామిగతా 2లో...



# ద్వాక్రా వ్యవస్థ దేశానికే ఆదర్శం

**గుంటూరులో సరస్ మేళా 2026ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**నేను తెచ్చిన ఈ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా నిలిచింది: సీఎం చంద్రబాబు**

**మహిళల ఆర్థిక ప్రగతి కోసం తాను తెచ్చిన ద్వాక్రా వ్యవస్థ దేశానికే ఆదర్శమన్న సీఎం**

**ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని వెల్లడి**

**కూటమి ప్రభుత్వం సంక్షమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టీకరణ**


**పొదుపు సంఘాలకు వేల కోట్ల రూపాయల విలువైన రుణాల చెక్కుల పంపిణీ**

అమరావతి,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**

మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడాలనే సదుద్దేశంతో 30 ఏళ్ల క్రితం తాను ప్రారంభించిన డ్వాక్రా (పొదుపు సంఘాల) వ్యవస్థ, నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు సాధించిన ఆర్థిక స్వావలంబన చూస్తుంటే తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం గుంటూరులో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సరస్ మేళా 2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ మిగతా 2లో...



## ఏపి ప్రయోజనాలు బాబు తాకట్టు



- రాయలసీమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు
- సీమ ఎత్తిపోతలపై దుష్ప్రచారం వెనక కుట్ర
- తెలంగాణకు దాసోహమన్న సిఎం చంద్రబాబు
- రేవంత్ రెడ్డితో బాబు రహస్య ఒప్పందం
- ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు
- మీడియా సమావేశంలో జగన్ ఘాటు విమర్శలు

అమరావతి,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**

రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల.. సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. సీఎం సీట్లో కూర్చుని చంద్రబాబు ఏపీ ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. మిగతా 2లో...

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

**ఏకంగా 500 శాతం సుంకాల విధింపునకు రెడీ**

**బిల్లును సిద్ధం చేసిన అమెరికా**




వాషింగ్టన్,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహంమిగతా 2లో...

## పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్ళండి

**సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలి**

**బాధ్యులైన అధికారుపై శాఖాపరమైన చర్యలు**

**ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశం**

అమరావతి,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**

పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది.మిగతా 2లో...




## వైకాపాలా రప్పా రప్పా మన విధానం కాదు

**ప్రజల తీర్పునకు అనుగుణంగా సేవలు అందించాలి**

**సమస్యలను పరిష్కరిస్తూనే..విమర్శలను తిప్పికొట్టాలి**

**మంత్రులతో లోకేశ్ వెల్లడి**

అమరావతి,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**

వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు.మిగతా 2లో...



## ఏపీలో నిలిచిపోనున్న ఆర్టీసీ అద్దె బస్సులు..

**సమ్మెకు యజమానుల పిలుపు**

**ఈ నెల 12 నుంచి బస్సులు నిలిపివేయాలని నిర్ణయం**

**అద్దె పెంచాలంటూ యజమానుల సంఘాల డిమాండ్**

ఏపీఎస్ ఆర్టీసీలో సమ్మె వాతావరణం నెలకొంది. అద్దె బస్సుల యజమానులు సమ్మె సైరన్ మోగించారు. తమకు చెల్లించే అద్దెను పెంచాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 12వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సులను నిలిపివేయనున్నట్లు హెచ్చరించారు.




## కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారు

**వాటికి అడ్డు చెప్పవద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది: బండి సంజయ్**

**పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారన్న బండి సంజయ్**

హైదరాబాద్,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న నీటి ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పకూడదని ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.మిగతా 2లో...



# బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేసేది

**బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేసేవారు**

**మోదీ సర్కారుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు**

**కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని వెల్లడి**

**మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తానంటే అంగీకరించేది లేదన్న ముఖ్యమంత్రి**

హైదరాబాద్,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**

2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు గెలుచుకుని ఉంటే రాజ్యాంగాన్నే మార్చివేసేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెజారిటీ ఉందన్న కారణంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మార్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మిగతా 2లో...



## మంత్రుల తీరుపై మరోమారు అసహనం

**జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ**

**లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ**

**పర్యాటక రంగం గేమ్ చేంజర్ కానుంది**

**కేబినేట్ సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి**

**మంత్రుల తీరుపై మరోమారు అసహనం**



అమరావతి,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**

జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని సిఎం చంద్రబాబు తెలిపారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలన్నారు. జల రవాణా మెరుగుపర్చుకుంటే అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. రెండున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించింది.మిగతా 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేసేది

(మొదటి పేజి తరువాయి)

ఉపాధి హామీ నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. మెజారిటీ ఉందన్న అహంకారంతో చట్టసభలను వినియోగించి పేదలను అణిచివేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయం ఇదేనని ఆయన పిలుపునిచ్చారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఆయన అన్నారు.
ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం చేసిందని ఆయన మండిపడ్డారు. అందుకే గత ఎన్నికల్లో 400 సీట్లను లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రజలను అప్రమత్తం చేయడంతో బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని ఆయన పేర్కొన్నారు. దీనితో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడిందని ఆయన అన్నారు. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకువచ్చారని, దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారు

(మొదటి పేజి తరువాయి)

నీటి పంపకాల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న వాగ్యుద్ధం నేపథ్యంలో ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉండగా, కేవలం 299 టీఎంసీలకు మాత్రమే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు అంగీకారించారని ప్రశ్నించారు.కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ప్రజలను పదేపదే మోసం చేశారని ఆయన ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ తన వాటాను పూర్తిగా వాడుకోలేదని, అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర విభజన సమయంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పవద్దని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో స్పష్టంగా ఉందని, అయితే ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రస్తావన లేదని ఆయన అన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీల నీటిని తరలించారని, దీనిని తెలంగాణ కాంగ్రెస్ గానీ, బీఆర్ఎస్ గానీ గతంలో పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన తప్పిదాలు చూస్తే తనకు ఆశ్చర్యం కలుగుతోందని ఆయన అన్నారు.

## పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్ళండి

(మొదటి పేజి తరువాయి)

అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సీఐడీ, ఏసీబీ నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికుమార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని ఏపీ హైకోర్టు వెల్లడించింది. ఇక మాజీ ఏవీఎస్‌వో సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు తీవ్రత దృష్ట్యా చార్జ్‌షీట్ దాఖలు వరకూ దర్యాప్తును పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. పరకామణిలో సంస్కరణలపై టీటీడీ సమర్పించిన నివేదికపై హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడికి సమర్పించిన కానుకల లెక్కింపు విధానం మెరుగు పరిచేందుకు.. అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల ఏపీ హైకోర్టుకు టీటీడీ సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం అంటే.. జనవరి 5వ తేదీన నివేదిక అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన ఏపీ హైకోర్టు గురువారంపై విధంగా స్పందించింది

## జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజి తరువాయి)

అన్ని రకాల ఇళ్లు, నివాసాలు, భవనాలు, నిర్మాణాల వివరాలను సేకరించనున్నారు. దేశంలో ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2021లో ఈ జనగణన ప్రక్రియను నిర్వహించాల్సి ఉంది. కానీ కొవిడ్ కారణంగా.. ఈ ప్రక్రియను వాయిదా వేశారు. తాజాగా ఈ జనన గణన ప్రక్రియను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. తొలి దశలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జరగనుంది. ఇక రెండో దశలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది అంటే.. 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ జనాభా లెక్కలు పూర్తిగా డిజిటల్ రూపంలో చేయనుంది. ఈ జనగణనతోపాటే కులగణనను సైతం చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో కులగణన ప్రక్రియను చేపట్టి.. పూర్తి చేసింది. దీనిని ఆధారంగా చేసుకుని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపడుతుందంటూ మోదీ ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ విమర్శలు సంధిస్తున్న సంగతి తెలిసిందే.

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

(మొదటి పేజి తరువాయి)

ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

## వైకాపాలా రప్పా రప్పా మన విధానం కాదు

(మొదటి పేజి తరువాయి)

ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి. అభివృద్ధి-సంక్షేమం సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. వైకాపా కుట్రలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలి. అందరూ ఏకతాటిపైకి వచ్చి అసత్య ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి. ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి. పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలని లోకేశ్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు.

## ఏపీలో నిలిచిపోనున్న ఆర్టీసీ అద్దె బస్సులు..

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు గురువారం ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.స్త్రీశక్తి పథకం అమలు తర్వాత బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగిందని, దీనివల్ల తమపై అదనపు భారం పడుతోందని యజమానులు చెబుతున్నారు. మరోవైపు పెరిగిన ఇంధన, నిర్వహణ ఖర్చులతో నష్టాలు వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో అద్దె పెంచడం తప్పనిసరి అని వారు వాదిస్తున్నారు.ఈ విషయంపై ఆర్టీసీ యాజమాన్యంతో చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. యాజమాన్యం నెలకు అదనంగా రూ. 5,200 ఇచ్చేందుకు ముందుకొచ్చినా, ఈ పెంపు చాలా స్వల్పమని యజమానుల సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. తమతో చర్చించి అద్దెను మరింత పెంచాలని కోరుతూ సమ్మెకు దిగుతున్నట్లు స్పష్టం చేశాయి.

# ఎపి ప్రయోజనాలు బాబు తాకట్టు

(మొదటి పేజి తరువాయి)

గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'సొంత రాష్ట్రాన్ని తన స్వార్థ ప్రయోజనాలకు తాకట్టుపెట్టారు. రాయలసీమ ఎత్తిపోతలపై రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికార ముద్ర వేశారు. రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మంత్రులు మాట్లాడుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ వెనుక గొప్ప ఉద్దేశ్యం ఉంది. రాయలసీమ ఎత్తిపోతల ఆపమని కోరినట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. రేవంత్ వ్యాఖ్యలు చూస్తే చంద్రబాబు ఏపీని అమ్మకానికి పెట్టారని చెప్పడానికి నిదర్శనం. శ్రీశైలంలో 881 అడుగులు ఉంటేనే పోతిరెడ్డిపాడుకు నీళ్లు వస్తాయి.. పోతిరెడ్డిపాడు నుంచి 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. ఇరవై ఏళ్లలో మూడు, నాలుగుసార్లే అన్ని నీళ్లు తెచ్చుకోగలిగాం' అని అని వైఎస్ జగన్ తెలిపారు. 800 అడుగుల్లోపే 2 టీఎంసీల నీళ్లు తీసుకునేందుకు.. తెలంగాణలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టారు. ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు జరుగుతున్నాయి.777 అడుగుల నుంచే లెఫ్ట్ పవర్‌హౌస్ ద్వారా..4 టీఎంసీల నీళ్లు తెలంగాణ ఖాళీ చేస్తున్న పరిస్థితి. మనకు నీళ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్నాం. తెలంగాణలో పవర్‌హౌస్ ద్వారా ఇష్టారీతిన నీళ్లు తీసుకుంటున్నారు. తెలంగాణలో లిఫ్ట్‌లు, పవర్‌హౌస్‌తో రోజుకు 8 టీఎంసీలు తీసుకుంటున్నారు. శ్రీశైలం, సాగర్, పులిచింతల పవర్‌హౌస్‌లు తెలంగాణెళి ఆపరేట్ చేస్తోంది. ఓటుకు నోటు కేసులో ఆడియో, వీడియోలతో అడ్డంగా దొరికారు. అందుకే చంద్రబాబు నోరు మెదపలేని పరిస్థితి ఉందని జగన్ ఎద్దేవా చేశారు. మేం వచ్చే నాటికే తెలంగాణలో లిఫ్ట్‌ల పనులు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు లేవని వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు దగ్గరుండి రాయలసీమ లిఫ్ట్ ను ఖూనీ చేశారన్నారు. చంద్రబాబు, ఆయన మంత్రి కలిసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అక్కర్లేదని మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. స్టెబిలైజింగ్ రిజర్వాయర్లు కట్టకపోతే కుప్పానికే కాదు చిత్తూరు జిల్లాకు తాగునీళ్లు ఉండవని జగన్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచను అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు బాదుడే బాదుడుతో ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు గడవక ముందే రాష్ట్రం రూ. 3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసారని తెలిపారు. సంపద సృష్టిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల దిశగా నడిపిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని కోరారు. మెడికల్ కాలేజీల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.. కానీ లాభాలు మాత్రం ప్రైవేటు వాళ్లకే. ఇది స్కాం కాక మరేమిటని ప్రశ్నించారు. చంద్రబాబు స్కాంలకు కాదేది అనర్హమని అన్నారు. ఇసుక.. లిక్కర్.. ఆఖరికి రేషన్ బియ్యంలోనూ స్కాంలేనని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను 19 నెలల్లోనే స్కామాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని తెలిపారు. ప్రజల నుంచి దోచుకోవడానికి దొడ్డిదారులు వెతుకుతున్నారని, చార్జీలు, టోల్‌లు, సెస్‌ల పేరుతో ఇష్టమొచ్చినట్లు జనాలపై ఆర్థిక భారం మోపుతున్నారని తెలిపారు. బాదుడుతో సంపద సృష్టిస్తున్నారా అని ప్రశ్నించారు. గతంలో రాయలసీమలో ఉన్న ఏ ప్రాజెక్టునూ పూర్తిగా వాడుకోలేని పరిస్థితులు ఉండేవని, 40ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీళ్లు నింపలేకపోయారని తెలిపారు. ఎన్జీటీ అభ్యంతరాల తర్వాత కేంద్రం నుంచి ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ మూడుసార్లు సమావేశమైతే రాష్ట్రం తరఫున చంద్రబాబు కనీసం నోరు మెదపలేదని జగన్ తెలిపారు.

## నదీగర్భంలో రాజధాని ఎలా నిర్మిస్తారు

**అమరావతిపై మరోమారు జగన్ సంచలన వ్యాఖ్యలు**

అమరావతి,జనవరి8(ఆర్ఎన్ఎ):రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సమయంలో వైఎస్ జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలోజగన్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా నదీగర్భంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నారని జగన్ ఆరోపించారు. దీనిని సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాజధాని అనే పదమే లేదని.. సీఎం ఎక్కడ కూర్చొంటే అదే రాజధాని అంటు ఆయన పునరుద్ఘాటించారు. నదీ గర్భంలో భవన నిర్మాణాలకి అనుమతులివ్వరని.. అలాంటింది రాజధాని నిర్మాణం చేపడుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. రహదారులు, నీరు, విద్యుత్ సరఫరా లేని ప్రాంతంలో రాజధాని నిర్మాణం అంటూ వైఎస్ జగన్ వ్యంగ్యంగా అన్నారు. సో కాల్డ్ క్యాపిటల్ అంటూ అమరావతిని ఆయన అభివర్ణించారు. అమరావతి రాజధానిగా ఉండడం వల్ల తమకేమీ అభ్యంతరం లేదని ఇటీవల వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తాజాగా వైఎస్ జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే

రాజధాని అనే పదానికి రాజ్యాంగంలో ప్రత్యేక నిర్వచనం లేదని, భారత రాజ్యాంగంలో 'రాజధాని' అనే పదం ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన స్పష్టం చేశారు. 'ప్రభుత్వం ఎక్కడి నుంచి పని చేస్తే.. అదే ఆ రాష్ట్ర రాజధాని' అని పేర్కొన్న జగన్.. శాసనసభ, మంత్రులు, అధికారులు అందరూ అక్కడి నుంచే పాలన సాగిస్తారని, పాలనా వ్యవస్థ మొత్తం అక్కడి నుంచే నడుస్తుందన్నదే రాజధాని అసలైన అర్థం అని వివరించారు.అసలు, నదీ పరివాహకంలో రాజధాని నిర్మాణం సరికాదు అన్నారు వైఎస్ జగన్.. అమరావతి ప్రాంతంలో రాజధాని నిర్మాణంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఆయన.. నదీ పరివాహక ప్రాంతంలో రాజధాని నగరం నిర్మించాలనుకోవడం సరికాదని, రివర్ బేసిన్‌లో భవనం కట్టడానికే సాధారణంగా అనుమతి ఉండదని, అలాంటి ప్రాంతంలో మొత్తం నగర నిర్మాణం చేపట్టాలనుకోవడం ప్రమాదకరమైన, అవివేకమైన నిర్ణయం అని విమర్శించారు వైఎస్ జగన్.అమరావతి భౌగోళికంగా, మౌలికంగా రాజధానికి అనువైన ప్రాంతం కాదని అన్నారు వైఎస్ జగన్.. విజయవాడ, గుంటూరు నగరాలకు దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో అమరావతి ఉందని, విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు లేని ప్రాంతమని, రోడ్లు, పవర్, వాటర్ కనీస అవసరాలే లేని చోట రాజధాని నిర్మాణం ఎలా సాధ్యం..? అని ప్రశ్నించారు. ఇక, 'రివర్ బేసిన్‌లో భవనాల నిర్మాణానికే అనుమతులు ఉండవు.. అలాంటిది నగరం నిర్మిస్తామనడం సరికాదు' అంటూ జగన్ ప్రభుత్వ నిర్ణయంపై తన అభిప్రాయాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల సౌకర్యం, భద్రత, అభివృద్ధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని రాజధాని నిర్ణయం ఉండాలని, పాలనా కేంద్రం ఎక్కడి నుంచి సమర్థంగా పనిచేస్తుందో అదే రాజధానిగా గుర్తించబడుతుందని పేర్కొన్నారు.

---

# పొదుపు సంఘాలకు నేరుగా రుణసదుపాయం

(మొదటి పేజి తరువాయి)



రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "డ్వాక్రా సంఘాలను చూస్తే నా గుండె గర్వంతో ఉప్పొంగుతుంది. 30 ఏళ్ల క్రితం మహిళలు సమావేశాల కోసం బయటకు వస్తే ఎగతాళి చేసిన వారే, ఇప్పుడు వారి ప్రగతిని చూసి అభినందిస్తున్నారు. ఈ రోజు డ్వాక్రా సంఘాలు తిరుగులేని వ్యవస్థగా రికార్డు సృష్టించాయి. రాష్ట్రంలో కోటీ 13 లక్షల మంది డ్వాక్రా మహిళలు రూ. 26 వేల కోట్ల నిధిని, రూ. 5,200 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవడం వారి పట్టుదలకు నిదర్శనం. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 46,590 కోట్ల బ్యాంకు రుణాలు పొందారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు" అని వివరించారు.
ఈ ప్రదర్శన మినీ ఇండియాను తలపిస్తోందని, పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. దేశ రాజధానిలో జరిగే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రానికి తీసుకొచ్చిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను చంద్రబాబు అభినందించారు.
తెలుగుదేశం పార్టీకి ఆడబిడ్డలతో ఉన్నది ప్రత్యేక అనుబంధమని చంద్రబాబు గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆనాడే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, వారి ఉన్నత విద్య కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించానన్నారు. రాష్ట్రంలో 89 లక్షల మంది డ్వాక్రా, 24 లక్షల మంది మెప్మా సంఘాల సభ్యులున్నారని తెలిపారు.
తాను ఇచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, ఇప్పుడు ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే 93 వేల మంది సూక్ష్మ, చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా మారారని, డ్వాక్రా మహిళలు విదేశాలకు వెళ్లి శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదిగారని కొనియాడారు.

సంక్షమం, అభివృద్ధే లక్ష్యం

ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదని, ప్రజలకు సేవ చేసే సేవకుడని చంద్రబాబు అన్నారు. తమ కూటమి ప్రభుత్వం సంక్షమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పనిచేస్తోందని తెలిపారు. 'తల్లికి వందనం' కింద ఏటా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. 'దీపం' పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. 'సంజీవని' కార్యక్రమంతో రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తామని, పేదరికం లేని సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా, స్త్రీ నిధి పథకం కింద డ్వాక్రా సంఘాలకు రూ. 1,375 కోట్ల చెక్కును, సెర్ప్ ద్వారా మరో రూ. 2,171 కోట్ల రుణాలను సీఎం పంపిణీ చేశారు. చేనేత వస్త్రాల స్టాల్స్‌ను సందర్శించిన ఆయన, తన అర్ధాంగి భువనేశ్వరి కోసం ఒక చీరను కొనుగోలు చేశారు. తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నాడని ఓ మహిళ విన్నవించుకోగా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తక్షణమే రూ. 6 లక్షలు మంజూరు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

# మంత్రుల తీరుపై మరోమారు అసహనం

(మొదటి పేజి తరువాయి)

క్యాబినేట్‌లో అజెండా అంశాలు ముగిశాక,రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు అన్ని తీర ప్రాంత జిల్లాలో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి. జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ. 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది. యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 నుంచి రూ. 4.90కి తగ్గించాం. ఫెర్రో అల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఏడాదిపాటు విద్యుత్ రాయితీలను కల్పిస్తే, తర్వాత అవే ఉత్పత్తి చేసుకుంటాయి. చీరాలలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించాలి. సూర్యలంకలో కొత్తగా 3 హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్. పర్యాటక రంగంలో అన్ని అవకా శాలను అందిపుచ్చుకోవాలి. బార్లకు, లిక్కర్ షాపులకు తేడా లేకుండా ఏఈఆర్‌టీ ఛార్జీలు సమం చేయాలని చంద్రబాబు అన్నారు. 'సముద్రంలో కలిసే జలాలు తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా. నీరు ఊరికే సముద్రం పాలైతే ఎవరికీ ఉపయోగం ఉండదు. నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లొచ్చు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలి. అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్నాం. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని సీఎం వివరించారు. కేబినెట్ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రుల పనితీరు, పార్టీ వ్యవహారాల నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీ తర్వాత పార్టీ కార్యాలయానికి తరచూ తానే రావాల్సి వస్తోందని, అయినా ప్రజల నుంచి వచ్చే వినతులు తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. నెలకు రెండు నుంచి మూడు సార్లు నేనే పార్టీ ఆఫీస్‌కు రావాల్సి వస్తోంది. అయినా వినతులు మాత్రం తగ్గడం లేదన్న సీఎం చంద్రబాబు.. ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రులు మరింత చొరవ చూపాలని సూచించారు. పార్టీ కోసం ఐదేళ్ల పాటు కష్టపడ్డ కార్యకర్తల పేర్ల జాబితాను అందించమని పలుమార్లు కోరినా.. ఇప్పటికీ జిల్లాల నుంచి పూర్తి వివరాలు అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు.. ఎన్నిసార్లు అడిగినా.. పార్టీ కోసం ఐదు సంవత్సరాలు కష్టపడ్డ వారి పేర్లు ఇవ్వడం లేదు. ఈ నిర్లక్ష్యం సరైన పద్ధతి కాదు అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. పార్టీ నిర్మాణం, పార్లమెంటు స్థాయి కమిటీల ఏర్పాటులోనూ మంత్రుల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందలేదని పేర్కొన్న చంద్రబాబు.. పార్లమెంటు స్థాయిలో కమిటీలు కూడా నేనే పూర్తి చేశాను. దీన్ని బట్టి ఆయా జిల్లాల మంత్రుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ప్రజా సమస్యలు, పార్టీ వ్యవహారాలు, కమిటీల ఏర్పాట్లలోనూ తానే ముందుండి పూర్తి చేయాల్సి రావడం చూస్తుంటే.. జిల్లా అధ్యక్షులు, జిల్లా మంత్రుల పనితీరు ఎలా ఉందో ప్రజలు, పార్టీ శ్రేణులు అంచనా వేసుకోవచ్చు అన్నారు సీఎం చంద్రబాబు.. మంత్రులు పార్టీ, ప్రజా సమస్యలపై సమానంగా దృష్టి పెట్టాలని ఆయన స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. పార్టీ శ్రేణుల వినతులు, కార్యకర్తల గుర్తింపు, ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, పార్టీ కోసం పని చేసిన వారికి న్యాయం చేయాలనే బాధ్యతను గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు హితవు పలికారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం09 జనవరి 2026

## శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో

# సంక్రాంతి ముందస్తు సంబరాలు
















**.ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:** శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, క్రాంతినగర్, నంద్యాలలో నేడు సంక్రాంతి ముందస్తు సంబరాలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ప్రీప్రైమరీ మరియు ప్రైమరీ విద్యార్థుల కోసం సంప్రదాయబద్ధంగా భోగి పళ్ళు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ శ్రీ సుధాకర్ సర్ మరియు శ్రీమతి రమ్య మేడం చిన్నారులపై సంప్రదాయబద్ధంగా భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేశారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు అందుకున్నాయి. విద్యార్థుల పేరెంట్స్ కోసం నిర్వహించిన మెహందీ మరియు రంగోలి పోటీలకు మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ శ్రీ సుధాకర్ సర్ మరియు శ్రీమతి రమ్య మేడం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ శ్రీ సుధాకర్ సర్, విద్యార్థుల్లో భారతీయ పండుగలు, సంప్రదాయాలు, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. రంగోలి పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఐదుగురు పేరెంట్స్‌ను ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేశారు. అలాగే మెహందీ పోటీల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విజేత పేరెంట్స్‌కు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శారద మేడం మరియు పాఠశాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ.

### ఆవిష్కరించిన నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ వారి క్యాలెండర్ ను జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్దన్ రెడ్డి, టి ఏ సి నిత్యానంద రాజులు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులకు ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అసోసియేషన్ క్యాలెండర్ ను బుధవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందమైన చిత్రాలతో క్యాలెండర్ను రూపొందించడం అభినందనీయమన్నారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన అమ్మాయినీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. దేశం అభివృద్ధి వైపు నడవాలంటే నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలి అన్నారు. కార్యక్రమంలో సి ఆర్ ఎం టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ సిజి వెంకటేష్ ,జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, నవాజ్ భాష ,పుల్లయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్

### ఫిబ్రవరి 21, 22వ తేదీలలో.నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో.

### వేదిక: రామకృష్ణ పిజి కాలేజీ ప్రాంగణం.3 లక్షల రూపాయల నగదు బహుమతులు.


ఇంటర్నేషనల్ రేటింగ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, పాట్రన్ సుధాకర్, కార్యదర్శి రామసుబ్బారెడ్డి

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:** ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఫిబ్రవరి 21, 22వ తేదీలలో నంద్యాల ఎస్బిఐ కాలనీలో ఉన్న శ్రీ రామకృష్ణ డిగ్రీ పీజీ కాలేజీ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ ఫీడే ఓపెన్ రాపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. రామకృష్ణ డిగ్రీ కళాశాల లో గురువారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామ కృష్ణా రెడ్డి, అధ్యక్షులు డా. జి.రవికృష్ణ, నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్షులు సుధాకర్,నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి టోర్నమెంట్ వివరాలు తెలియజేశారు. నంద్యాలలో మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ ఫీడే ఓపెన్ రాపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, ప్రథమ బహుమతి 30 వేల రూపాయలు,ద్వితీయ బహుమతి 20 వేల రూపాయలు,తృతీయ బహుమతి 15 వేల రూపాయలు కలిపి,వివిధ విభాగాలలో మొత్తం మూడు లక్షల రూపాయల నగదు బహుమతులతో పాటు విజేతలకు ట్రోఫీలను, పతకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ లోపు **www.apchess.org** లో క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవల్సి ఉంటుంది. అంతర్జాతీయ ఫిడే రేటింగ్ మెరుగుపరచుకోవడానికి, రేటింగ్ లేని క్రీడాకారులు కొత్తగా రేటింగ్ తెచ్చుకోవడానికి ఈ టోర్నమెంట్ ఉపకరిస్తుందని అన్నారు. ఈ సదవకాశాన్ని చెస్ క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ సభ్యత్వం కలిగి ఉండాలి. సభ్యత్వం ఉన్నవారు 2025- 26 వ సంవత్సరానికి రెన్యువల్ చేసుకోవలసి ఉంటుంది.కొత్తగా ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ సభ్యత్వం చేసుకోవాలనుకునే వారు బాలాజీ కాంప్లెక్స్ లోని కళారాధన కార్యాలయం పై అంతస్తులో ఉన్న చెస్ అకాడమీలో సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల మధ్యలో సంప్రదించవచ్చు.ఈ సందర్భంగా టోర్నమెంట్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9010451585.

## యూరియాను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి 08:** యూరియా నువ్వు ప్రభుత్వం నిర్మించిన ధర కట్టే అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు తెలిపారు.యూరియాను ఎంఆర్పి కంటే అధిక ధరకు విస్తరించినట్లయితే కఠిన చ ర్య ల ు . మండల వ్యవసాయ అధికారి, నంద్యాల ప్రసాద్ రావు మరియు నంద్యాల తహసీల్దార్ శ్రీనివాసులు నంద్యాల మండల కేంద్రంలో గల పలు ఎరువులు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో భాగంగా బైసాని ట్రేడర్స్, సంజీవరెడ్డి ఏజెన్సీస్, మారుతీ ట్రేడింగ్ కంపెనీ దుకాణాల యందు స్టాక్ రిజిస్టర్ ,బిల్ బుక్స్, రసీదులను బయో ఉత్పత్తుల కంపెనీలకు సంబంధించిన అనుమతి పత్రాలను, దుకాణం లోని నిలువలను పరిశీలించడం జరిగింది.ఆలాగే యూరియా నిల్వలను,రోజువారీ అమ్మకాలను పరిశీలించడం జరిగినది.ఈ సందర్భంగా నంద్యాల మండల తహసీల్దార్ మాట్లాడుతూ యూరియా వివరాలను ప్రతీ రోజు వ్యవసాయ శాఖ వారు రూపొందించిన బోర్డు యందు అప్డేట్ చెయ్యాలని, యూరియా ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీస్కుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అనుమతి పొందిన ఎరువులను మాత్రమే దూకాన దారులు విక్రయించాలని, అదేవిధంగా బయో ఉత్పత్తుల అమ్మకాలకు అవసరమైన అన్ని ధృవ పత్రాలు దుకాణం దారులు సరిగా నిర్వహించాలని లేనిచో ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారం దుకాణాల పై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించడం జరిగినది.

## రైల్వేజోన్‌కి శంకుస్థాపనకు ఏడాది పూర్తి

### అయినా మొదలు కాని కార్యకలాపాలు

### జివిఎంసి వద్ద ఎపి లోక్‌సత్తా నేతల నిరసన

విశాఖపట్టణం,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి** విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడిన దక్షిణ కోస్తా సౌత్ కోస్ట రైల్వే జోన్ కి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత ఏడాది జనవరి 8 న శంకుస్థాపన చేసి నేటికి 12 నెలలు పూర్తి కావచ్చినా నేటికీ కేంద్ర రైల్వే శాఖ గెజిట్ విడుదల చేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని ఎపి లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరుని నిరసిస్తూ ?. గురువారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ ? 2019 ఫిబ్రవరి లో కేంద్ర ప్రభుత్వం దక్షిణ కోస్తా (సౌత్ కోస్ట్) రైల్వే జోన్ ఏర్పాటు చేసిందని, 2020 లో రూ.170 కోట్లు బ్జడెట్ కేటాయింపులు చేసారన్నారు. 2025 జనవరి లో డిపిఆర్ ఆమోదిస్తూ, అదే నెల 8 న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం జోన్ కార్యాలయంకి శంకుస్థాపన కూడా చేసారన్నారు. 2025 జూన్ 5 న జోన్ జిఎం గా సందీప్ మాథుర్ ని నియమించారని, విఎంఆర్డీఏ నిర్మించిన డెక్ బిల్డింగ్ లో 6,7, అంతస్థుల భవనాలు తీసుకొని సిద్ధం చేసారన్నారు. ఇంత జరిగినప్పటికీ నేటికీ రైల్వే జోన్ గెజిట్ విడుదల చేయకపోవడం శోచనీయం అన్నారు. గెజిట్ విడుదల చేయకపోతే ఉద్యోగుల సర్దుబాటు, జోన్ హద్దులు, పరిపాలనా వ్యవహారాలు ఎలా సాగుతాయని బాబ్జి ప్రశ్నించారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లు ఇప్పటికే వెనకపడ్డాయని కేంద్ర మంత్రులు, రాష్ట్ర ఎంపిలు, గెజిట్ విడుదలకు కేంద్ర

ప్రభుత్వం పై ఒత్తిడి తేవడంలో విఫలమైయ్యారని ఆరోపించారు. విశాఖపట్నం రైల్వే జోన్ రాజు లేని రాజ్యంలా ఉందని, రాష్ట్ర విభజన చట్టం షెడ్యూల్ 8 లో జోన్ అంశం స్పష్టంగా ఉండికూడా 12 సంవత్సరాల్లో పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా నగర అధ్యక్షుడు ఎం.ఎస్.ఎన్.మూర్తి, గౌట్టాపు సుధీర్ ఐ.అనంతలక్ష్మ, రాజేశ్వరి, మోహంతి, తాట్రాజు రాజారావు, బోర రమేష్, నాగరాజు, తుమ్మగంటి రామ్మోహనరావు, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.సూరప్పడు, అకేష్, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ - స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో

# నంద్యాల జిల్లా ముందుండాలి

**వీబీజీ రామ్ జీ ద్వారా ఉపాధి, జీవనోపాధి కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి -ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మన్ లంకా దినకర్**

**నంద్యాల బ్యూరో, జనవరి 7,(రిపబ్లిక్ న్యూస్):**స్వర్ణాంధ్ర విజన్ ఏ2047 లక్ష్యల సాధనకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వికసిత్ భారత్ - స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు. వీబీ-జీ రామ్ జీ, వైద్య-ఆరోగ్యం, విద్య, జల్ జీవన్ మిషన్, అమృత్ 1.0 ఉ 2.0, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఇరవై సూత్రాల కార్యక్రమం (వికసిత్ భారత్ ఉ స్వర్ణాంధ్ర ప్రదేశ్) ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ఏ2047 లక్ష్యల సాధనకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య, విద్యా రంగాల్లో స్పష్టమైన ఫలితాలు రావాలన్నారు.







### ఉపాధి హామీ - వీబీఉజీ రామ్ జీ

2019-24 మధ్య ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ ఎంటైటిల్మెంట్, వాస్తవ వ్యయం మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని, లేబర్ వేతనాలు 100 శాతం వినియోగించినట్లు చూపడంలో అనుమానాలు ఉన్నాయని ఛైర్మన్ తెలిపారు. కేవైసీ తర్వాత తగ్గిన లబ్ధిదారులపై స్పష్టత తీసుకురావాలని, అవకతవకలను అరికట్టి నిజమైన కూలీలకు న్యాయం చేయాలని ఆదేశించామన్నారు. పని దినాలు 100 నుండి 125కి పెంపు, రైతులకు 60 రోజుల మినహాయింపు అనంతరం మొత్తం 185 రోజులు కూలి లభించేలా కేంద్రం తీసుకొచ్చిన వీబీఉజీ రామ్ జీ ద్వారా నంద్యాల జిల్లాకు అధిక నిధులు రాబట్టేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

### వైద్య - ఆరోగ్య రంగం

జిల్లాలో 100 శాతం ప్రసవాలు ఆసుపత్రులలోనే జరుగుతున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ఉడిసెంబర్ మధ్య 21,481 మంది శిశువులు జన్మించారు. జననీ సురక్ష యోజన (జీఞ), సుఖీభవ ద్వారా 3,125 మంది గర్భిణీలకు రూ.29.03 లక్షలు, జననీ శిశు సంరక్ష కార్యక్రమం (జీూఖ) కింద రూ.18.55 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కింద 2024ఉ25లో మొదటి కాన్పు 7,492, రెండో కాన్పులో ఆడ శిశువు 3,904 మందికి కలిపి 11,396 మందికి నగదు బదిలీ చేశారు. 2025ఉ26 నుండి ఐసీడీఎస్ ద్వారా అమలు చేయగా ఇప్పటివరకు 5,451 మందికి సహాయం అందించారు. ఐఎంఆర్ రాష్ట్ర సగటు 18 కాగా, నంద్యాల జిల్లా 7గా, ఎంఎంఆర్ రాష్ట్ర సగటు 39 కాగా, జిల్లా 36గా నమోదైందన్నారు.

### అనీమియా ముక్త్ భారత్ ఉ స్క్రీనింగ్

రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (=దీూఖ) కింద 2,86,324 మందిలో 2,51,964 మందికి స్క్రీనింగ్ పూర్తి చేసి, 7,267 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించి చికిత్స అందిస్తున్నారు. ఆర్కెఎస్కె ద్వారా 41,255 మంది కిశోరఉకిశోరీలను కవర్ చేస్తున్నారు.

### ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవ

డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 1.50 లక్షలకు పైగా వైద్య సేవలు అందించామని తెలిపారు. 108 (30), 104 (34), 102 (19) వాహనాల ద్వారా సేవలు కొనసాగుతున్నాయని, రెస్పాన్స్ టైమ్ తగ్గించేందుకు నిరంతర పర్యవేక్షణ అవసరమని సూచించారు.

### విద్యా రంగం

తల్లికి వందనం పథకం కింద జిల్లాలో 2.49 లక్షల మంది విద్యార్థులకు రూ.325 కోట్లు అందిస్తున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా 1.39 లక్షల విద్యార్థులకు నోటుపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు, ఇతర మౌలిక సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు.

### పీఎం శ్రీ - మన బడి మన భవిష్యత్

జిల్లాలో 221 మోడల్ ప్రాథమిక పాఠశాలలు, 44 పీఎం శ్రీ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయి. పీఎం శ్రీ పథకం కింద రూ.6.47 కోట్లు మంజూరు కాగా, రూ.3.21 కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తయ్యాయని, మిగిలినవి మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజనం ఉ పీఎం పోషణ్ కింద జిల్లాలోని 1,354 పాఠశాలల్లో 1.24 లక్షల విద్యార్థుల్లో 1.15 లక్షల మందికి వారంలో ఐదు రోజులు కోడి గుడ్డుతో పౌష్టికాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

### తాగునీరు - అమృత్, జల్ జీవన్ మిషన్

సురక్షిత తాగునీరు స్వర్ణాంధ్ర సాధనలో కీలకమని పేర్కొంటూ, నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 1.0 పనులు పూర్తికావస్తున్నాయని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అమృత్ 2.0 ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులోనూ వేగం పెంచాలని సూచించారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకు కేంద్ర ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు చేయాలి.

**-20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 08:**స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్య సాధన దిశగా కేంద్ర ప్రాయోజిత పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా, సమర్థవంతంగా అమలు చేయాలని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 20 పాయింట్ ఫార్ములా అమలుపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, డీఆర్ఓ రాము నాయక్, సీపీఓ ఓబులేసు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం "విబిజి రామ్ జి (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్)" కార్యక్రమాన్ని ఏప్రిల్ 1 నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కొత్త విధానంలో లేబర్, మెటీరియల్, పరిపాలనా వ్యయాలను కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులతో భరిస్తుందన్నారు. దీని ద్వారా ఉపాధి హామీ పనిదినాలను 100 నుంచి 125 రోజుల వరకు పెంచడం జరుగుతుందని, ఇది మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడడంతో పాటు స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు దోహదపడుతుందన్నారు.వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో



భాగంగా జననీ సురక్ష యోజన కింద గర్భిణీలకు అందుతున్న సేవలు, నగదు సహాయంపై వివరాలు తెలుసుకున్నారు. సున్నిపెంట ప్రాంతంలో గిరిజనుల సంఖ్య అధికంగా ఉండటంతో అక్కడి సీహెచ్సీలో గైనకాలజిస్టు నియామకానికి చర్యలు తీసుకుంటామని, ఈ అంశాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రితో చర్చిస్తామని తెలిపారు. విద్యా శాఖకు సంబంధించి పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధికి వివిధ దశల్లో మంజూరైన నిధులను మార్చి 31 నాటికి పూర్తిగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు. సమగ్ర శిక్ష ద్వారా జిల్లాలో 1.39 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద ఎస్సీ, బీసీ కాలనీల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, మూల జలాశయం నుంచి చివరి ఇంటి వరకు నీటి మ్యాపింగ్ సక్రమంగా నిర్వహించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకంలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు నమోదు కావడాన్ని అభినందిస్తూ, బ్యాంకర్లు లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. మెప్మా మహిళా సంఘాల ద్వారా పథకంపై విస్తృత అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉపాధి హామీ పనుల ద్వారా ప్రతి గ్రామంలో ఉత్పాదక ఆస్తుల సృష్టిపై దృష్టి సారించాలని, కేటాయించిన బడ్జెట్‌ను మార్చి 31లోగా పూర్తిగా వినియోగించాలని డ్వామా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ కార్డులు, పీఎం సూర్య ఘర్ వంటి పథకాల అమలులో వేగం పెంచి ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూర్చాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్య శాఖకు సంబంధించి పూర్తిస్థాయి సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలని ఆదేశించారు. అలాగే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సంబంధిత అన్ని శాఖలతో సమన్వయం సాధిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ పథకాలు ప్రజలకు సకాలంలో, సమర్థవంతంగా అందుతాయని కలెక్టర్ తెలిపారు.

## నంద్యాల జిల్లాలో ఫుడ్ కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీ రెడ్డి విస్తృత తనిఖీలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:**ఫుడ్ కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీ రెడ్డి గారు నంద్యాల జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నందికొట్కూరు, జూపాడుబంగ్లా మరియు ఆత్మకూరు మండలాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలు, జడ్పీ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మీల్స్), ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, ఫెయిర్ ప్రైస్ షాపులు (ఎఫ్‌పీ షాపులు), కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలు, అలాగే ఆత్మకూరు మండలంలోని కొత్తలచెరువు గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ముచ్చుమర్రి జడ్పీ పాఠశాలలో వంట నిర్వాహకులు భోజనం సరిగా తయారు చేయడంలేదని గుర్తించిన ఫుడ్ కమిషన్ సభ్యులు, సంబంధిత హెడ్‌మాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి రోజూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే భోజనం అందించాలని వంట నిర్వాహకులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.కొట్టాల చెరువు గిరిజన ఆశ్రమ పాఠశాలలో వంట సరుకుల నాణ్యత లోపంగా ఉన్నట్లు గుర్తించి, సంబంధిత హెడ్‌మాస్టర్‌కు హెచ్చరిక జారీ చేశారు. సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లతో మాట్లాడి, నాణ్యమైన నిత్యావసర సరుకులు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ సభ్యులతో పాటు జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీ జె. రవి బాబు, సివిల్ సప్లయ్ మేనేజర్ శ్రీ అశ్వత్ నాయక్, ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటక రాముడు, లీగల్ మెట్రాలజీ అధికారులు మరియు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనం గా విద్యా, మేధా, ప్రతిభ పోటీలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:**జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా, మేధా ప్రతిభా పోటీలు శ్రీ రామకృష్ణ పిజీ కళాశాలలో ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ వెంకటప్ప మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, కావున యువత వివేకానంద సందేశాలను స్ఫూర్తి గా తీసుకుని ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు. రామకృష్ణ విద్యా సంస్థ ల చైర్మన్ రామకృష్ణ రెడ్డి ప్రసంగిస్తూ యువతలో నైపుణ్యాభివృద్ధి, విజ్ఞానం, సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఇటువంటి పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని, యువత డ్రగ్స్, ఆల్కహాల్, పొగాకు, గుట్కా వంటి చెడు వ్యాసనాలకు ఆకర్షతులు కాకూడదని వాటివల్ల జాతి నిర్వీర్యం అవుతుందని, కావున దురవ్యాసనాలకు దూరం గా ఉండాలని పిలుపునిచ్చారు. సెట్కూరు సీఈఓ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ మై భారత్ పోర్టల్ లో ఉంచిన డ్రాఫ్ట్ నేషనల్ యూత్ పాలసీ ని పరిశీలించి యువత, మేధావులు, స్వచ్ఛంద సేవాసంస్థలు, యువజన సంఘాల సభ్యులు తమ సూచనలు, సలహాలు సెట్కూరు కార్యాలయ మెయిల్ ఐడి ఎవశీంవ్ఎబ-తీబతీఏస్త్రఝఅశ్రీ. ఎశీఎ కు పంపాలని తెలిపారు. పోటీల విజేతలు వక్తృత్వం 1) డి.జయలక్ష్మి 2) డి.దివ్య 3) వై. వర్షిత వ్యాస రచన 1) వి.శ్రావణి, 2) బి.ప్రణతి 3) డి.కౌసర్ డిబేట్ 1) రేవతి ప్రణవ సాయి 2) తేజదీప్ కుమార్ 3) రవికిరణ్ క్విజ్ 1) ఉషారాణి గ్రూప్, 2) మైథిలి గ్రూప్ 3) అశ్విత గ్రూప్ లకు జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రాలు బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి శ్రీ రాజు, బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లలిత, గణేష్ కమ్యూనిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సత్యనారాయణ, మాజీ జెడ్పీ సభ్యురాలు శ్రీమతి నారాయణమ్మ, గణేష్ కమిటీ సభ్యులు శ్రీ శంకర్, న్యాయవాది శ్రీ రామచంద్రు జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

## ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప కఠిన హెచ్చరిక.

**ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 08:**

నంద్యాల జిల్లా మహానంది గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సభ్యులు శ్రీ పి. వెంకటప్ప గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు రోజుల క్రితం 9వ తరగతి చదువుతున్న విజయ్ అనే విద్యార్థి పాఠశాల ఆవరణలో ఉన్న ఇనుప కడ్డీ తలకు గుచ్చుకోవడంతో తీవ్రంగా గాయపడి, ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటన పూర్తిగా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లే చోటు చేసుకున్నదని, విద్యార్థుల భద్రత పట్ల కనీస బాధ్యత కూడా పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదం సంభవించిందని తీవ్రంగా విమర్శించారు. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు మాత్రమే కాకుండా, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అదేవిధంగా వసతి గృహాన్ని తనిఖీ చేసిన సమయంలో, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించగా కుళ్ళిపోయిన టమోటాలు,





క్యారెట్లు, ఉల్లిగడ్డలు కనిపించడం షాక్‌కు గురి చేసిందని తెలిపారు. ఇదేనా గిరిజన పిల్లలకు పెడుతున్న ఆహారం? అని అధికారులను ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకునే నేరమని మండిపడ్డారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమం విషయంలో ఎలాంటి అలసత్వం చూపినా, అది చిన్న అధికారి అయినా, పెద్ద అధికారి అయినా సరే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతమైతే, ఏపీ ఎస్టీ కమిషన్ నేరుగా జోక్యం చేసుకొని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుందని స్పష్టంగా ప్రకటించారు. ఈ ఘటనపై తక్షణ విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించామని తెలిపారు. అలాగే విద్యార్థులకు మెరుగైన భద్రతా ఏర్పాట్లు, నాణ్యమైన ఆహారం అందేలా వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యుల వెంట ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప , జిల్లా అధ్యక్షులు రామరాజు, సుగాలెక్కులు పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుండాల నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నాగసారి సుంకన్న , మాజీ జెడ్పీటిసి సభ్యురాలు నారాయణమ్మ గిరిజన నాయకులు వెంకటేష్, లోక్ నాయక్ , అంజి నాయక్, రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జీనత్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:** నంద్యాల పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న జీనతుల్ ఖురాన్ బాలికల మద్రాసలో జీనత్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పి 4 మార్గదర్శి బంగారు కుటుంబంలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంప్ మరియు ఉచిత మెడిసిన్స్ పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా టీడీపీ 24 వ వార్డు ఇంఛార్జ్ అడ్వకేట్ సాయిరాం రాయల్ పాల్గొన్నారు.జూ4 ప్రభుత్వ కోఆర్డినేటర్ వెంకట చెన్నయ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.డా. ఆఫ్రిన్ సుల్తానా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు, విద్యార్థినిలకు ఉచిత పరీక్షలు చేసి వారికి కావలసిన మెడిసిన్ అందజేశారు. సాయిబాబా నగర్ లో ఉన్న ఫార్మసీ అండ్ జనరల్ స్టోర్ భాష సహకారంతో ఈ మెడిసిన్స్ పంపిణీ చేస్తున్నామని జీనత్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ తెలిపారు. వార్డు ఇంచార్జ్ సాయిరాం మాట్లాడుతూ గత కొంతకాలంగా జీనత్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ట్రస్ట్ విద్యారంగం తో పాటు, ఇతర రంగాలలో కూడా తమ సేవలను నిర్వహిస్తూ పేదలకు అవసరమయ్యే ఎన్నో కార్యక్రమాలను చేశారని తెలిపారు. కులమతాలకు అతీతంగా భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తారని వారికి ఎప్పుడు ఏ ఆపద వచ్చిన తన తోడుంటానని అన్నారు.

## వైయస్సార్ నగర్ లో మౌలిక వసతులు కల్పించాలి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:** నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన వైయస్సార్ నగర్ లో సీసీ రోడ్డు డ్రైనేజీలు వీధిలైట్లు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు లక్ష్మీదేవి ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ అన్నారు. వైయస్సార్ నగర్ సిపిఐ శాఖ సమావేశం ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పై నాయకులు మాట్లాడుతూ వైయస్సార్ నగర్ 2007 వ సంవత్సరంలో ఏర్పాటు కావడం జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు అక్కడ ఎటువంటి మౌలిక వసతులు లేవు. ముఖ్యంగా వైయస్సార్ నగర్ లోని రెండవ ట్యాంక్ దగ్గర న అన్ని రహదారులలో సిసి రోడ్లు లేవు డ్రైనేజీలు లేవు వర్షాకాలం వచ్చిందంటే చిన్నపాటి వర్షానికే రహదారులన్నీ వర్షపు నీటిలో బురదతో తేలతో పాములతో విష పురుగులతో అక్కడివారు అనేక ఇబ్బందులకు గురి అవుతూ ఉంటారు. వైయస్సార్ నగర్ ఏర్పడి 20 సంవత్సరములు కావస్తున్న ఎంతమంది ప్రజాప్రతినిధులు వచ్చిన ఈ ప్రాంతం అభివృద్ధి కావడం లేదు వైయస్సార్ నగర్ లో మౌలిక వసతులు కల్పించేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలను నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం వైయస్సార్ నగర్ సిపిఐ నూతన శాఖను 30 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యదర్శిగా శివరాజు సహాయ కార్యదర్శులుగా జగదీష్ ఎం విజయకుమార్ లను వెన్నుకోవడం జరిగింది.

## అమరావతిలో దేవతలా...ఎక్కడా కనిపించరే?

### మనుషులు, వాళ్ళ కష్టాలు కనబడుతున్నాయి

### చంద్రబాబు వ్యాఖ్యలపై మాజీ ఎంపి చింతా మోహన్ ఎద్దేవా

గుంటూరు,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**



తెలుగు మహా సభల్లో అమరావతి దేవతల రాజధాని అని చంద్రబాబు అనడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి చింతామోహన్ ఎద్దేవా చేశారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తున్న తనకు ఎక్కడా ఒక దేవత కూడా కనపడలేదనీ, ఒక్క దేవత అయినా కనపడితే మాట్లాడదాం అనుకున్నానని కానీ మనుషులు, వాళ్ళ కష్టాలు కనబడుతున్నాయే తప్ప, ఎక్కడా దేవతలు కనబడడం లేదు.. అని చింతామోహన్ ఎద్దేవా చేశారు. గురువారం చింతామోహన్ మీడియాతో మాట్లాడుతూ ఎక్కడైనా రాజధాని నిర్మాణానికి వెయ్యి ఎకరాలు చాలునన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి లక్ష ఎకరాలు అవసరం లేదు అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 80 శాతం మంది ప్రజలు అమరావతి రాజధానిని కోరుకోవడం లేదు అని అన్నారు. వారానికి ఒకసారి ఢిల్లీకి చంద్రబాబు పరుగులు తీస్తున్నారని విమర్శించారు. అమరావతి మరో కర్నూల్ అవుతుందనే అనుమానం కలుగుతోందన్నారు. రాజధాని ప్రాంతంలో రైతులు సంతోషంగా లేరని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం దుర్మార్గమని మండిపడ్డారు. కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్ హృదయంలో నుంచి ఉపాధి హామీ చట్టం పుట్టిందని చెప్పారు. దేశ స్వాతంత్రం కోసం, అంటరానితనానికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ ఎన్నో పోరాటాలు చేశారు అని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కారంచేడు, చుండూరు తరహాలో తెలియకుండా అనేక హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. దేశంలో జ్యుడీషియల్ వ్యవస్థ బలహీన పడుతోందన్నారు. కోట్ల రూపాయలు ఉన్న వారి కోసమే కోర్టులు ఉన్నట్లు న్యాయ వ్యవస్థ మారుతోందని ఆరోపించారు. కోర్టులలో ఆర్థికపరమైన అంశాలు, టెండర్లు, కాంట్రాక్టులు వంటి తగాదాలపై మాత్రమే కేసులు జరుగుతున్నాయన్నారు. సామాజిక న్యాయంపై ఏమాత్రం కోర్టులలో కేసుల విచారణ జరగడం లేదు అని చెప్పారు. సామాజిక స్పృహ తో జడ్జీలు పనిచేయవలసిన అవసరం ఉందని చింతామోహన్ కోరారు. రాష్ట్రంలో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రూ.4 వేల పెన్షన్ ఇస్తే పేదరికం నిర్మూలన జరగదు అని చెప్పారు.

## ముఖ్యమంత్రి గారు...మున్సిపల్ కాంట్రాక్టర్ ల

# బకాయిలు చెల్లించండి..

### ఏడేళ్లు చేసిన 35 కోట్ల పనుల బకాయిలు చెల్లించండి -కాంట్రాక్టర్లకు సీరియల్ ప్రకారం డబ్బులు చెల్లించండి...

### .నిధి పోర్టులో బిల్లులు ఎక్కించనీ అధికారులు - బకాయిలు చెల్లించకుంటే ఆత్మహత్యలే శరణ్యం...

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,మంత్రి నారా లోకేష్ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించండి.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్టర్ లు ముందుకువచ్చి సమస్యలు బహిర్గతం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు.కాంట్రాక్టర్ల బకాయిలు ఇవ్వకపోతే ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సప్ కా ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లు,మున్సిపాలిటీలో పనిచేసిన కాంట్రాక్టర్లు బకాయిలపై మీడియా సమావేశాలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో నంద్యాల మున్సిపల్ కాంట్రాక్టర్లు శ్రీధర్ రెడ్డి,రామ సుబ్బారెడ్డి,సందీప్ నాయుడు,రఘునాథ నాయుడు,రాజారెడ్డి,సత్యనారాయణ,నాగరాజు,వెంకటరామి రెడ్డి,వెంకటేశ్వర్లు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీలో పని చేసిన అందరూ కాంట్రాక్టర్లు దాదాపు 2019 నుంచి ఏడేళ్లుగా వివిధ పనులు చేశామన్నారు.పట్టణంలో వివిధ ప్రాంతాల్లో చేసిన పనులు దాదాపు 35 కోట్ల పనులు చేశామన్నారు.ఏడేళ్లుగా చేసిన పనులకు ఒక్క పైసా కూడా చెల్లించలేదన్నారు.అప్పులు చేసి పనులు చేశామని వడ్డీలు కట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో చేసిన పనులు సి.ఎఫ్.ఎంఎస్ లో నమోదుచేశారని ప్రస్తుత ప్రభుత్వం వాటిని క్యాన్సిల్ చేసి నిధి పోర్టల్ లో ఎక్కించాలని ప్రభుత్వం చెప్పిందన్నారు.ఈ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తున్నా నిధి పోర్టల్ లో అధికారులు ఎక్కించకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.2017,2018 లో ఎస్సీ,ఎస్టీ సంబంధించిన బిల్లులు జనరల్ ఫండ్ లో నుంచి చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోలేదన్నారు.సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కట్టిన స్టాంప్ డ్యూటీ దాదాపు 6 కోట్లు మున్సిపాలిటీకి రావాల్సి ఉందని,ఆ డబ్బు వస్తె ఇస్తామని అధికారులు చెబుతున్నారన్నారు.కోట్లాది రూపాయలు కాంట్రాక్టర్లు డిపాజిట్ డబ్బులు అప్పట్లో చెల్లించామని, కనీసం డిపాజిట్ డబ్బులైనా చెల్లించాలని అడిగితే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.నంద్యాల మున్సిపాలిటీలో అత్యవసరంగా చేసిన పనులు సి బిల్లులు కూడా చెల్లించడం లేదని వాపోయారు.2019 నుంచి కొందరు కాంట్రాక్టర్లు మెయింటైన్ పనులు చేసిన వాటికి మోక్షం లేదన్నారు.నంద్యాల మున్సిపల్ పరిధిలో చేసిన పనులు మొత్తం అన్ని కలుపుకుంటే దాదాపు 35 నుంచి 38 కోట్లు బకాయిలు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లిస్తే సంక్రాంతి పండుగ జరుపుకుంటామని నాయకులు,అధికారులు కాంట్రాక్టర్లకు న్యాయం చేయాలని కోరారు.పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.విశేషం ఏమంటే మున్సిపల్ అధికారులు ముక్కు పిండి పన్నులు వసూళ్లు చేస్తున్నారు కానీ ఆ డబ్బులు ఎక్కడికి పోతున్నాయి అనేది మాత్రం గోప్యం.సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్న చందంగా డబ్బులు కాంట్రాక్టర్ల వి...గొప్పలు మాత్రం రాజకీయ నాయకు అడిచేసం,ఇది చేశాం అని చెప్పుకొని కాంట్రాక్టర్ల జీవితాలు నాశనం చేశారు.

## డ్రగ్స్ కు దూరంగా విద్యార్థులు, యువత ఉండాలి.






### -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 08:** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కల్యాణ మండపం(ఆల్వాల సత్రం )లో ఆంధ్ర విద్యార్థి సంఘం ఎన్ టైమ్స్ ఆధ్వర్యంలో గురువారం లీవ్ డ్రగ్స్ - సేవ్ లైఫ్ అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణకు కొరకు విద్యార్థులతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖాముఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ యువత, విద్యార్థులు చెడు మార్గంలో పయనిస్తే వారితో పాటు వారి కుటుంబ తీవ్రంగా నష్టపోతుందని, సమాజంలో గౌరవంగా నిలిచి జీవించేందుకు యువత పోటీపడాలని, డ్రగ్స్, మారకద్రవ్యా ల నివారణకు యువత నడుం బగించాలనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. విద్యార్థులు, యువత చెడుకు దూరంగా ఉంటూ నవ సమాజం కోసం పనిచేయాలని, ఆదర్శ పౌరులుగా రాణిస్తారణి ఆశిస్తున్నాం అన్నారు. నందికొట్కూరు సి ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఈగల్ టీమ్ కూడా పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాల గురుంచి, అలాగే చట్టాల గురుంచి వివరించారు. ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు తురకా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎన్ టైమ్స్ అధినేత షేక్ నిజామ్ మాట్లాడుతూ మా వంతుగా సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతో డ్రగ్స్ గురించి అవగాహనా చేసామన్నారు. ఈ కార్యక్రమాన్ని యాంకర్ గా సమన్వయంగా నడిపించడం జరిగింది. ఈ మంచి కార్యక్రమంను ఏర్పాటుకు కృషి చేసిన ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు నాగరాజును ఎంపీ శబరి అభినందించారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు రఘురామిరెడ్డి, కౌన్సిలర్ లాలు, టీడీపీ యూత్ నాయకులు ఎన్ ఎం జె అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## భూమిపై రైతుకు భరోసా కల్పించేందుకే కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




**ఆంధ్ర ప్రగతి మిడుతూరు జనవరి 08:** భూమిపై రైతుకు భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ రాజముద్రణతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నారని, గత వైసీపీ వై ఎస్ జగన్ పాలనలో ఫోటోల పిచ్చితో రైతులను ఆగం చేశారని, రైతుల ఇళ్ల వద్దకే అధికారులు వచ్చి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం మా మంచి ఉమ్మడి ప్రభుత్వంకే దక్కిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మిడ్తూరు మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రైతులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రెవెన్యూ వ్యవస్థను ప్రక్షళన బాట పట్టించి, రాజముద్రణతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తున్నారనీ, ఏడాదిలోనే రెవెన్యూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. గత ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో భూముల రీసర్వే పేరుతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించారని ఆమె విమర్శించారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ భూముల హద్దురాళ్లపై కూడా జగన్ ఫోటోలు ముద్రించి తన పైశాచిక ఆనందం పొందారని విమర్శించారు. రాష్ట్రంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. నంద్యాల జిల్లాలో 51,017 రాజముద్రణతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. కొత్త పాస్ పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రణతో పాటు క్యూ ఆర్ కోడ్ తో భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ఆధునిక సాంకేతికతతో చంద్రబాబు ప్రభుత్వం ముద్రించడం జరిగిందన్నారు. రైతులు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమికి సంబంధించిన పూర్తి వివరాలు కనిపిస్తాయని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేస్తే ఉచితంగా సరిదిద్దుతూ కొత్త పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో మిడ్తూరు తహసీల్దార్ టీ. శ్రీనివాసులు, వి ఆర్ ఓ ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీఓ సురేష్, టీడీపీ సీనియర్ నాయకులు చెరుకుచెర్ల రఘురామయ్య, తిమ్మాపురం టీడీపీ నాయకులు శ్రీనివాస రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, మిడ్తూరు భగీరథ రెడ్డి, జలకనూరు స్వామిరెడ్డి, శేషిరెడ్డి, కొనేటమ్మ పల్లె రఘురామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రేవంత్ రెడ్డి ప్రకటనపై స్పందించకపోతే

# చంద్రబాబు రాజీనామా చేయాలి

**చంద్రబాబు చరిత్ర అంతా రాయలసీమకు అన్యాయమే**

**నీటిపై అవగాహన లేని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రాజీనామా చేయాలి**

**రాయలసీమ జీవనాడి రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేసే వరకు పోరాటం -రాష్ట్రంలో కేంద్రంలో రాయలసీమ వ్యతిరేక ప్రభుత్వాలు**

**రాయలసీమ ఎత్తిపోతల పథకం పరిశీలనలో జి ఈశ్వరయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 08:** తెలంగాణ అసెంబ్లీ సాక్షగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలుపుదల చేసినట్టు చేసిన ప్రకటన పై చంద్రబాబు నాయుడు స్పందించకపోతే రాయలసీమ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని రాయలసీమ హక్కులకు భంగం కలిగించాలని చూస్తే రాజకీయ సమాధి కి పునాదిరాయిగా రాయలసీమ ఎత్తిపోతల పథక ఉద్యమం ఊపిరి పోస్తుందని, రాయలసీమ జీవనాడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసే వరకు పోరాటం చేపడతామని గురువారం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాయలసీమ జిల్లాల శాశ్వత కరువు నివారణ చర్యల్లో భాగంగా 2020 మే నెల 5వ తేదీన 6829.15 కోట్ల అంచనా వ్యయంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం, శ్రీశైలం కుడి ప్రధాన కాలువ వెడెల్పు సామర్థ్యం పెంపు పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ జి.ఓ నెం. 203 జారీ చేశారు అన్నారు. శ్రీశైలం జలాశయం వెనకబాగంలో సంగమేశ్వర నుంచి రోజుకు 3 టియంసిలు చొప్పున ఎత్తిపోతల పథకం ద్వారా పోతిరెడ్డిపాడు దిగువన నాలుగు కిలోమీటర్ల వద్ద శ్రీశైలం కుడి ప్రధాన కాలువలో కలిపేందుకు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద నుండి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వరకూ కాలువ సామర్థ్యాన్ని 80,000

క్యుసెక్కులకు పెంపు, అక్కడినుండి

శ్రీశైలం కుడి కాలువ (ఎస్.ఆర్.బి.సి), గాలేరు నగరి సుజల ప్రవంతి ప్రధాన కాలువ గండికోట వరకు 20,000 క్యుసెక్కుల నుండి 30,000 క్యుసెక్కులకు పెంచుతూ తెలుగుగంగ, ఎస్ ఆర్ బి సి, నిప్పుల వాగు సామర్థ్యం పెంచేందుకు నిధులు కేటాయించి 80% పనులు పూర్తయ్యాయని ప్రభుత్వం మారిన మరుక్షణం పనులు నిలువుదల చేయడం విచారకరమన్నారు. పైగా పనులు నిలుపుదలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకే నిలుపుదల చేసినట్టు అసెంబ్లీ సాక్షగా ప్రకటిస్తే కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించలేదంటే వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని వారు ఆరోపించారు.

నికర జలాలు కలిగిన ఎస్ ఆర్ బి సి, కేసీ కెనాల్, తెలుగంగ, మిగులు జలాలపై ఆధారపడి నిర్మించిన గాలేరు నగరి, జివిఎస్ఎస్ రెండో దశ నుంచి హెచ్ ఎన్ ఎస్ ఎస రెండో దశ ప్రాజెక్టులకు రావలసిన నీటి ముఖ ద్వారం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు నీళ్లు అందాలంటే శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులు అమలు చేయాల్సి ఉండగా శ్రీశైలం కుడి ఎడమల విద్యుత్తు ఉత్పత్తి, నీటిమట్ట ఆమలకు నోచుకోక రాయలసీమకు నీళ్లు అందడం లేదన్నారు. వేసవి ఆరంభంలోనే భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయి గుక్కాడు మంచినీటి కోసం అల్లాడిపోతున్న పరిస్థితుల్లో శ్రీశైలం నుండి త్రాగునీటి కోసం నీటిని తరలించే వెసులుబాటు లేదన్నారు. ఏడాదిలో 30 రోజులు వరద సమయంలో వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్న రాయలసీమ ప్రాజెక్టులకు పూర్తిస్థాయి నీటిని తరలించే వెసులుబాటు లేదన్నారు. రాయలసీమ నెల్లూరు జిల్లాల లోటు తీర్చేందుకు చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల ఆటో తెలంగాణకు, ఇటు ఏపీలో ఉన్న అవగాహన రాహిత్యంతో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేతలకు ఎలాంటి నష్టం లేదన్నారు.

హక్కులు అవకాశాలు కోల్పోయి నిత్యం కరువు వలసలు ఆత్మహత్యలతో తల్లడిల్లుతున్న రాయలసీమ కృష్ణా పెన్నార్ ప్రాజెక్టును, రాష్ట్ర రాజధానిని కోల్పోయిందన్నారు. చంద్రబాబు గత తొమ్మిది సంవత్సరాల పాలన లో ప్రాజెక్టులకు నిధులు కేటాయించకపోవడం వల్ల బచావత్ ట్రిబ్యునల్ లో నికర జలాలు కోల్పోయి, మిగులు జలాలపై ఆధార పడాల్సి వచ్చిందని వాటిని కూడా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కాలరాస్తూ ఇచ్చిన తీర్పు రాయలసీమ పాలిట మరణ శాసనంగా మారిందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలో ఉన్న చంద్రబాబు ఏ అంటే అమరావతి పి అంటే పోలవరం నిధులన్నీ ఒక ప్రాంతానికి పరిమితం చేసి వెనకబడిన ప్రాంతాలను విస్మరించారన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని డబల్ ఇంజన్ సర్కారులో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పెద్దపేట వేస్తామని ఒకవైపు చెబుతూ మరోవైపు రాయలసీమ అభివృద్ధిని పూర్తిగా పక్కకు నడుతున్నారని వారు ఆరోపించారు. కనీసం నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపి రాష్ట్ర నీటి హక్కులు కాపాడాల్సిన డబల్ ఇంజన్ సర్కారులో కూడా దగాకోర విధానాలతో రాయలసీమ రైతాంగం నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వంట కాలంలో నిర్మాణం ద్వారా ప్రతి గ్రామానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు అందించాల్సిన చంద్రబాబు గోదావరి బనకచర్ల ఎత్తిపోతల పథకం పేరుతో కాంట్రాక్టర్ల కడుపు నింపే ప్రాజెక్టు చేపడతామని చెప్పడం శోచనీయమన్నారు. 80 శాతం పనులు పూర్తయిన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేయడమే కాకుండా తెలంగాణ ప్రభుత్వంతో రూపాయి కారు ఒప్పందలు చేసుకొని రాయలసీమ నోట్లో మట్టియు కొట్టాలని చూడడం రాయలసీమ ద్రోహం చేయడమే అన్నారు. తెలంగాణ అసెంబ్లీ సాక్షగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో మాట్లాడి నిలుపుదల చేయించినట్లు చేసిన ప్రకటన పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించకపోతే ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని బార్ డిమాండ్ చేశారు. నీటిపారుదల ప్రాజెక్టులపై అవగాహన లేకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విషం చిమ్మిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత లేదన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మాట్లాడే రాయలసీమ నాయకులు ఎత్తిపోతల పథకం వల్ల జరిగే నష్టాలు ఏంటో చర్చించడానికి బహిరంగ చర్చకు రావాలని వారు సవాలు విసిరారు. రాయలసీమ ప్రయోజనాలను నష్టం కలిగించాలని చూస్తే రాజకీయ సమాధికి పునాదిరాయిగా రాయలసీమ ఎత్తిపోతల ఉద్యమం మారుతుందని వారు హెచ్చరించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తిచేసే వరకు అన్ని వర్గాలను ఏకం చేసి పోరాటానికి శ్రీకారం చుడతామని వారు స్పష్టం చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై అభ్యంతరాలను తెలుపుతున్న తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేని ప్రాజెక్టులు నిర్మాణానికి శ్రీకారం చుట్టి, అడ్డగోలు కేటాయింపులు కావాలని వితండవాదం చేస్తుంటే తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసం బిజెపి తానా అంటే తందానా అనే సామెత లాగా నీటి కేటాయింపుల సమీక్ష పేరుతో రాయలసీమకు తీవ్ర అన్యాయం చేసిన బ్రిజేస్ కుమార్ ట్రిబ్యునల్ కు కట్టబెట్టడం, ఎగువ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడం నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బిజెపి వివాదాలను జటిలం చేస్తుందన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

**సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫీ.**

**నలంద హై స్కూల్ హెచ్ ఎం బి. పురుషోత్తం నాయుడు.**



**ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 08:**

డోన్ నలంద హై స్కూల్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో నలంద హై స్కూల్ హెచ్ ఎం బి. పురుషోత్తం నాయుడు అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో హై స్కూల్ విద్యార్థులకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా నలంద హై స్కూల్ హెచ్ ఎం బి. పురుషోత్తం నాయుడు , సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫిమాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలిపారు. విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి వాతావరణ కాలుష్యం, ఆరోగ్యం, పలు ఆంశాల పై అవగాహణ కల్పించి విద్యార్థులు ప్రతిఒక్కరు మొక్కలు నాటి మహావృక్షాలుగా చేసి, ప్లాస్టిక్ ని వాడకుండా వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్' పట్టణాలు,గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఈ లక్ష్యంతోనే ప్రతి నెల మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్' నిర్వహించాలని ప్రభుత్వం ప్రణాళిక వేసిందని ప్లాస్టిక్ రహిత జీవనశైలిని ప్రతి ఒక్కరు అవలంబించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పిలుపునిచ్చారు. ప్రజలు మరియు అధికారుల సమిష్టి కృషితో స్వచ్ఛాంధ్ర సాధ్యమని, ప్లాస్టిక్ వల్ల కలిగే ముప్పును ప్రజలు గ్రహించాల్సిన ఆవస్యకత ఉన్నదని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చే విష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ – ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. నీటిని వృధా చేయకుండ జలసంక్షోభాన్ని అరికట్టాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బుడగ జంగాల హాస్టల్ కు

# ప్రభుత్వ స్థలం కేటాయించాలి

**బుడగ జంగాల రాష్ట్ర అధ్యక్షుడు తూర్పునాటి మనోహర్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 08:** నంద్యాల పట్టణం వైయస్సార్ నగర్ లో ఉన్న నేతజి సుభాష్ చంద్రబోస్ ఆవాసియ విద్యాలయ బుడగ జంగాల హాస్టల్ కు ప్రభుత్వ స్థలం కేటాయించాలని, లేదా ప్రభుత్వ బిల్డింగు ఏర్పాటు చేయాలని జిల్లాకలెక్టర్ రాజకుమారి గనియని బేడా బుడగ జంగం రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షుడు తూర్పు నాటి మనోహర్, ఆ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు శిరసాల జమ్మన్న ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినస పత్రం సమర్పించడం అయినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 జన గణన డిజిటల్ గృహాల లిస్టింగ్ – ఇంటింటి సర్వేలో కుల స్థానంలో బేడా బుడగ జంగం పొందపరచలేదు, మా కులాన్ని పొందపరిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోని న్యాయం చేయాలని, అలాగే బిక్షాటన నిర్మూలనకే జీవో ఇచ్చిన ప్రభుత్వం,మా కులమునకు రిజర్వేషన్ హక్కుల కల్పనకే జీవో ఇవ్వాలి. మరియు నంద్యాల పట్టణంలో ఉన్నబుడగ జంగాల హాస్టల్ కు ప్రభుత్వ స్థలము లేదా గవర్నమెంట్ బిల్లింగ్ కల్పించాలి వినతిని సమర్పించడం జరిగినది. అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ గారికి కూడా బుడగ జంగం హాస్టల్ అన్ని విధాలుగా ఆదుకొని మెరుగుపరచాలని వినతి పత్రాన్ని సమర్పిస్తూన్న రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహర్ గారు, నంద్యాల జిల్లా అధ్యక్షులు సిరిశాల జంబుల అన్న, మరియు రమణ, శ్రీను పుల్లయ్య ,చింతలయ్య, గడ్డం. సుబ్బరాయుడు, సుంకమ్మ పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం09 జనవరి 2026

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి !

**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్దతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది. సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా



ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడింట ఒకవంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్దతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001-2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడింట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్‌ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డారల్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఉద్యోగులపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇవన్నీ కూడ అమెరికా పెత్తనం కొనసాగించేందుకే అని ప్రపంచం గుర్తిస్తోంది.

# మా యుద్ధ విమానాలకు పెరిగిన గిరాకీ

## ఇక మాకు ఐఎంఎఫ్ రుణం కూడా అక్కర్లేదు -పాక్ రక్షనమంత్రి ఖవాజా ప్రగల్భాలు

ఇస్లామాబాద్,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**: ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బతిన్నా..పాక్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ప్రగల్భాలతో ప్రపంచాన్ని బురిడీ కొట్టించాలని చూస్తోంది. తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడలేని గిరాకీ వచ్చిందని, అవి హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయన్నారు. ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు. గతేడాది మే నెలలో భారత్‌తో నాలుగు రోజుల పాటు జరిగిన యుద్ధం తర్వాత పాకిస్థాన్‌కు రక్షణ ఆర్డర్లు పెరిగాయి. అవి ఏ స్థాయిలో అంటే.. ఆరు నెలల తర్వాత మాకు అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాల అవసరం ఉండకపోవచ్చని, పాక్ మిలిటరీ సామర్థ్యాలు ప్రపంచం దృష్టిలో పడ్డాయని ఖవాజా వ్యాఖ్యలు చేశారు. ఖవాజా మాటలకు, పాక్ ప్రభుత్వ చర్యలకు ఏమాత్రం పొంతన లేదు. కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఐఎంఎఫ్ నుంచి కొన్నేళ్లుగా పాకిస్థాన్ నిధులు



అర్థిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నిధులు పొందేందుకు గాను ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణల్లో భాగంగా పాక్‌కు చెందిన అంతర్జాతీయ విమానయాన సంస్థను అమ్మేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది. ఇక, 2026-2027 బ్జడెట్‌లో కొన్ని సడలింపులు, సబ్సిడీలు ఇవ్వాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందుకోసం రుణషరతులపై మినహాయింపులు ఇవ్వాలని ఐఎంఎఫ్‌ను కోరుతోందని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఖవాజా చెప్పినట్టుగా పాకిస్థాన్ యుద్ధవిమానాలు జేఎఫ్-17, జే-10కు దొరికిన బయ్యర్లు అజర్‌బైజాన్, లిబియాలు మాత్రమే. బంగ్లాదేశ్ ఇంకా చర్చలు జరుపుతోంది. అయితే, జేఎఫ్-17కు రష్యా, చైనా, ఇటలీ, తుర్కియే, యూకేకు చెందిన పరికరాలను దాయాది అమర్చుతోంది. ఇంజిన్ రష్యాది కాగా.. దాని డిజైనర్, తయారీదారు చైనా. అందులో పాక్ తయారీ పరికరాలు పరిమితంగానే వాడుతున్నారు. దాంతో వాటి అమ్మకాల నుంచి వచ్చే ఆదాయంలో తమ వాటాను ఇతర దేశాలు తీసుకోగా.. షరీఫ్ ప్రభుత్వానికి వచ్చేది అంతంతమాత్రంగానే ఉంటుందని పాక్ రాజకీయ విశ్లేషకులు వెల్లడించారు. ఒకవేళ జేఎఫ్-17ను 15 మిలియన్ డాలర్లు, జే-10ను 40 మిలియన్ డాలర్లకు విక్రయించినా.. 2026 ప్రారంభం వరకు ఉన్న 300 బిలియన్ డాలర్ల అప్పులకుప్పను తొలగించుకోగలదా..? అని ప్రశ్నిస్తున్నారు.

# రఘురామ నోటికి తాళం!

## రంగంలోకి దిగిన రాష్ట్రపతి కార్యాలయం?

**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**

ఏపీ డిప్యూటీ స్పీకర్, ఫైర్ బ్రాండ్ లీడర్ రఘురామరాజు నోటికి తాళం పడనుందా? అనే చర్చ మొదలైంది. డిప్యూటీ స్పీకర్ హోదాలో ఉంటూ ఆయన రాజకీయ విమర్శలు చేయడం, టీవీ, యూట్యూబ్ డిబేట్లలో ప్రతిపక్ష నేతలను విమర్శించడాన్ని తప్పుపడుతూ జైభీం పార్టీ నేతలు రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదును పరిశీలించిన రాష్ట్రపతి కార్యాలయం తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా, రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. దేశ అత్యున్నత పదవిలో ఉన్న రాష్ట్రపతి దృష్టికి రఘురామ వ్యవహారం వెళ్లడం ఒక సంచలనమైతే, రాష్ట్రపతి కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖరాయడం అంతకు మించి సంచలనంగా మారిందనే చర్చ జరుగుతోంది. చాశ్రీంశీ =ఝుఎ - అమరావతి ఇష్యూని మళ్ళీ కెలికిన జగన్ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు రాజ్యాంగ పదవిలో ఉంటూ టీవీ చర్చల్లో పాల్గొంటున్నారని జైభీమ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరసా సురేష్ కుమార్ రాష్ట్రపతికి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తూ రాష్ట్రపతి కార్యాలయం సీఎస్ విజయానంద్ కు తాజాగా లేఖ రాసింది. దీంతో ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరోవైపు డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు వ్యవహారశైలిని ప్రశ్నిస్తూ తాము కోర్టులో పిటిషన్ కూడా వేయనున్నామని, ఆయన ఆ పదవికి తగరని ఫిర్యాదు చేయనున్నామని జైభీమ్ పార్టీ అధ్యక్షుడు జడ




శ్రవణ్ కుమార్ ప్రకటించారు. చాశ్రీంశీ =ఝుఎ - ఈడీతో ఢీ..డాక్యుమెంట్లు ఎత్తుకెళ్లిన మమత..బెంగాల్ లో రచ్చరచ్చ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ వంటి పదవుల్లో ఉన్న వారు రాజకీయ పార్టీల కార్యకలాపాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందని జడ శ్రవణ్ కుమార్ చెబుతున్నారు. ఆ పదవులకు ఎన్నికైన సందర్భంగానే తమ పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేయాల్సివుందని నిబంధనలు చెబుతున్నాయని శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. కానీ, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ విపక్షంపై విమర్శలు, వ్యాఖ్యానాలు చేస్తున్నారని శ్రవణ్ కుమార్ తెలిపారు. తమ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతి కార్యాలయం సూచించడాన్ని ఆయన స్వాగతించారు. చాశ్రీంశీ =ఝుఎ - వాపును చూసుకొని బలుపు.. భారత్ తో యుద్ధాన్ని క్యాష్ చేసుకుంటున్న పాకిస్తాన్ కాగా, ఏపీ రాజకీయాల్లో తాజా పరిణామం విస్తృత చర్చకు దారితీస్తోంది. గత ఎన్నికల్లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన రఘురామరాజు మంత్రి పదవిని ఆశించారు. అయితే ఆయన నోటికి భయపడే డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చారని, ఆ పదవి వల్ల ఆయన రాజకీయంగా విమర్శలు, ఇతర కార్యకలాపాలను నిరోధించవచ్చని కూటమి నేతలు భావించారని అంటున్నారు. అదే సమయంలో సభాధ్యక్ష స్థానంలో రఘురామను చూడటం విపక్ష నేత జగన్ రెడ్డికి ఇబ్బందిగా ఉంటుందని, ఇది రాజకీయంగా తమకు లాభిస్తుందని కూటమి నేతలు అంచనా వేసినట్లు చెబుతున్నారు. చాశ్రీంశీ =ఝుఎ - రక్షణ రంగానికి రెట్టింపు బడ్జెట్.. ట్రంప్ నిర్ణయంతో ఉలిక్కిపడ్డ ప్రపంచం.. అయితే, కూటమి నేతలు ఊహించింది ఒకటైతే, రఘురామరాజు వ్యవహారశైలి మరోలా ఉందని అంటున్నారు. గత ప్రభుత్వంలో వైసీపీ ఎంపీగా పనిచేసిన రఘురామరాజు స్వపక్షంలో విపక్ష పాత్ర పోషించి అప్పట్లో రాజకీయ సంచలనంగా మారారు. ఆయనపై గత ప్రభుత్వంలో రాజద్రోహం కేసు నమోదు చేయడం, ఆ సమయంలో చోటుచేసుకున్న పరిణామాలపై రఘురామ ఇప్పటికీ న్యాయపోరాటం చేస్తున్నారు. అదే సమయంలో తన రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్ చేస్తూ మీడియాలో ప్రత్యేక వ్యాఖ్యానాలు చేస్తున్నారని విపక్షం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. అయితే ఈ విషయంలో వైసీపీ నేరుగా కల్పించుకోకుండా, తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న దళిత నేత, మాజీ న్యాయమూర్తి జడ శ్రవణ్ కుమార్ ద్వారా ఆయనకు చెందిన పార్టీ తరఫున ఫిర్యాదు చేయించడమే రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.

# ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ కన్నుమూత

## సంతాపం ప్రకటించిన జైరామ్ రమేశ్

పూనె,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**



ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ (82) కన్నుమూశారు. ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పూనెలోని తన నివాసంలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు సిద్దార్థ్ గాడ్గిల్ గురువారం వెల్లడించారు. మాధవ్ గాడ్గిల్ పశ్చిమ కనుమల పర్యావరణ ప్రాముఖ్యతకు ఆయన విశేష కృషి చేశారు. ప్రపంచ జీవవైవిధ్య హాట్‌స్పాట్ అయిన పశ్చిమ కనుమలలో ఆయన చేసిన కృషికి గాను 2024లో ఐక్యరాజ్యసమితి అత్యున్నత పర్యావరణ గౌరవమైన వార్షిక ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డును బహూకరించింది. ఈగా, ఆయన పర్యావరణానికి సంబంధించి విలువైన సిఫార్సులను అందించారు. అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో పర్యావరణానికి నష్టం చేకూర్చకుండా కఠినమైన ఆంక్షలను తన నివేదికలో సిఫార్సు చేశారు. వాటిల్లో కొత్త రోడ్లు లేదా భవన నిర్మాణాల కట్టడాలకు అనుమతించరాదని, నిటారుగా ఉన్న వాలులో అభివృద్ధి చేయరాదని, రాతి తవ్వకాలపై నిషేధం విధించాలని ఆయన సిఫార్సు చేశారు. మాధవ్ గాడ్గిల్ మృతికి మాజీ పర్యావరణశాఖా మంత్రి, కాంగ్రెస సీనియర్ నేత జైరాం రమేశ్ సంతాపం తెలిపారు. 'మాధవ్ గాడ్గిల్ ఒక అత్యున్నతస్థాయి విద్యావేత్త, అవిశ్రాంత క్షేత్ర పరిశోధకుడు, మార్గదర్శక సంస్థ నిర్మాత, గొప్ప సంభాషణకర్త, ప్రజల నెట్‌వర్క్‌లు, ఉద్యమాలను దృఢంగా నమ్మిన వ్యక్తి, ఐదు దశాబ్దాలకు పైగా చాలామందికి స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శి, గురువు. ఆధునిక శాస్త్రంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో శిక్షణ పొందిన ఆయన జీవవైవిధ్య పరిరక్షణలో ఛాంపియన్‌గా నిలిచారు' అని జైరాం రమేష్ తన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాగే మాధవ్ స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచిపోతారని జైరాం రమేష్ అన్నారు.

---------------

# బిచ్చగాడి మృతి..4.5 లక్షల నగదు లభ్యం

## డబ్బాల్లో దాచుకున్న నగదు గుర్తించిన పోలీసులు

తిరువనంతపురం**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**::కేరళలో ఓ బిచ్చగాడు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అయితే అతని వద్ద ఉన్న కంటేనర్‌లో సుమారు నాలుగున్న లక్షల నగదును సీజ్ చేశారు. అలప్పుజాలో ఈ ఘటన జరిగింది. వాస్తవానికి ఆ ప్రాంత ప్రజలకు ఆ యాచకుడు సుపరిచితం. రోజూ అతను ఆ ఏరియాలోనే అడుక్కుంటూ తిరుగుతుంటాడు. అయితే సోమవారం రాత్రి ఆ బిచ్చగాడు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలు అయ్యాయి. అతన్ని సమీప ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రిలో అతని పేరును అనిల్ కిశోర్‌గా నమోదు చేశారు. చికిత్స అనంతరం అతడు ఎవరికీ చెప్పకుండా అక్కడినుంచి వెళ్లిపోయాడు. తన పేరు అనిల్ కిశోర్ అని ఆస్పత్రి అధికారులతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం ఆ యాచకుడి మృతదేహం ఓ దుకాణం ముందు ఉండటాన్ని మున్సిపల్ అధికారులు గుర్తించి పోస్ట్‌మార్టం కోసం ఆ మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. యాచకుడి మృతదేహం సమీపంలో ఓ ప్లాస్టిక్ డబ్బా దొరికింది. తనిఖీ కోసం దాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు పంపించారు. అది తెరిచి చూసిన అక్కడి అధికారులు ఒక్కసారిగా షాక్‌కి గురయ్యారు. దానినిండా డబ్బు ఉందని, అది రూ.4.5 లక్షలకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. స్థానిక పంచాయతీ సభ్యుడు ఫిలిప్ ఉమ్మన్ సమక్షంలో ఆ బిచ్చగాడి కంటేనర్‌ను ఓపెన్ చేశారు. దాంట్లో నగదును గుర్తించారు. ఆ మొత్తం విలువ సుమారు 4.5 లక్షలు ఉన్నట్లు తేల్చారు. సీజ్ చేసిన నగదులో రద్దు అయిన రెండు వేల రూపాయల నోట్లు ఉన్నాయి. ఇంకా విదేశీ కరెన్సీ కూడా ఉన్నది. ప్లాస్టిక్ టిన్నుల్లో నగదును స్టోర్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. తిండి కోసం కిశోర్ డబ్బులు యాచించేవాడు అని స్థానికులు చెప్పారు. కానీ అతని వద్ద అంత డబ్బు ఉన్న విషయం ఎవరికీ తెలియదన్నారు. అందరూ షాక్‌కు గురైనట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న డబ్బును కోర్టులో జమ చేయనున్నట్లు పోలీసులు చెప్పారు.

# గూడ్స్ నుంచి విడిపోయిన బోగీలు

## వెంటనే గుర్తించడంతో తప్పిన ప్రమాదం

అనంతపురం,**జనవరి 8 ఆంధ్ర ప్రగతి**



రాయదుర్గం పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో రన్నింగ్ గూడ్స్ ఇంజన్ నుంచి బోగీలు విడిపోయిన ఘటన కలకలం రేపింది. మొలకలమూరు నుంచి జిందాల్‌కు వెళ్లే గూడ్స్ రైలు.. రన్నింగ్‌లో ఉండగా, 4వ వ్యాగన్ వద్ద లింక్ కట్ కావడంతో సుమారు 45 బోగీలు.. ఇంజిన్ నుంచి విడిపోయాయి. ఇంజిన్ దాదాపు 2 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లింది. విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఇంజన్‌ను ఆపేశారు. రైలు రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. సాంకేతిక లోపంపై విచారణ చేపట్టామని తెలిపారు. బోగీలను మళ్లీ అనుసంధానం చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.



# 'టాక్సిక్' టీజర్‌లో స్టైలిష్ గ్యాంగ్‌స్టర్‌గా అదుర్స్!

'కేజీఎఫ్ణ చిత్రాలతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కన్నడ రాకింగ్ స్టార్ యష్.. తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే కానుక ఇచ్చారు. దాదాపు నాలుగేళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆయన నటిస్తున్న పాన్-వరల్డ్ మూవీ 'టాక్సిక్ణ టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'పెద్దల కోసం ఒక డార్క్ ఫెయిరీ టేల్ణ అనే ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ టీజర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.దాదాపు మూడు నిమిషాల నిడివి ఉన్న ఈ టీజర్ ఆద్యంతం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. రాయ అనే పాత్రఅబశ్రీ-శ్రీలో పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, నోట్లో సిగార్‌తో యశ్ మునుపెన్నడూ చూడని క్రూరమైన, స్టైలిష్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించారు. శ్మశానవాటిక నేపథ్యంలో కారుతో ఎంట్రీ ఇచ్చే సన్నివేశాలు, చేతిలో గన్‌తో ఆయన చేసే విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి. టీజర్ చివర్లో యశ్ చెప్పే "డాడీ ఈజ్ హెూము అనే డైలాగ్ అభిమానులతో ఈలలు వేయించడం ఖాయంగా కనిపిస్తోంది.

ప్రముఖ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఈ చిత్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తెరకెక్కిస్తున్నారు. కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసింది. ఈ భారీ ప్రాజెక్టులో యష్ సరసన నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషీ, రుక్మిణి వసంత్ వంటి స్టార్ హీరోయిన్లు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 మార్చి 19న తెలుగు, కన్నడ, హిందీ, తమిళం, మలయాళంతో పాటు ఇంగ్లీష్ భాషల్లోనూ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

# ఫిట్‌నెస్ అంటే సన్నగా అయిపోవడం కాదు

## : మహిళలకు బిపాషా బసు మెసేజ్



బాలీవుడ్ బ్యూటీ బిపాషా బసు నిన్న తన 47వ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆమె ఒక విలువైన మెసేజ్ ఇచ్చారు. ఫిట్‌నెస్ అంటే కేవలం డైటింగ్ చేసి సన్నగా అయిపోవడం కాదని, శరీరం లోపలి నుంచి ఎంత బలంగా ఉందనేదే నిజమైన ఫిట్‌నెస్ అని ఆమె స్పష్టం చేశారు. మన దేశంలో జిమ్ కల్చర్ పెద్దగా లేని రోజుల్లోనే బిపాషా ఫంక్షనల్ ఫిట్‌నెస్ గురించి అందరికీ తెలిసేలా చేశారు. ముఖ్యంగా బరువులు ఎత్తడం (వెయిట్ ట్రెయినింగ్) కేవలం మగవారికి మాత్రమే కాదు, మహిళలకు కూడా చాలా అవసరమని ఆమె గట్టిగా చెబుతున్నారు.

చాలా మంది మహిళలు వెయిట్ ట్రెయినింగ్ చేస్తే మగవారిలా కండలు వచ్చేస్తాయని భయపడతారు. కానీ అది పూర్తి అపోహ అని నిపుణులు చెబుతున్నారు. ఆడవారిలో కండరాలు పెరగడానికి కారణమయ్యే హార్మోన్లు తక్కువగా ఉంటాయి కాబట్టి, బరువులు ఎత్తడం వల్ల శరీరం లావుగా మారదు. బదులుగా అనవసరమైన కొవ్వు కరిగి బాడీ మంచి షేప్‌లోకి వస్తుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఎముకల బలహీనత, వెన్నునొప్పి, ఇంకా ఇతర సమస్యల నుంచి బయటపడాలంటే మహిళలకు వెయిట్ ట్రెయినింగ్ చాలా ముఖ్యం.

# అలాంటి ఇన్ సెక్యూర్ ఫీలింగ్స్ ఏం లేవు!



సాక్షి వైద్య

ఒకే హీరోతో ఇద్దరు భామలు నటిస్తోన్న క్రమంలో పోటీ సహజంగా కనిపిస్తుంది. ఎవరు బాగా నటించారు? ఎవరికి హీరోతో కాంబినేషన్ సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయి? ఎవరి పాత్ర ఎక్కువగా హైలైట్ అవుతుంది? ఏవరికి గుర్తింపు ఎక్కువగా వస్తుంది? అనే డిస్కషన్ సహజంగా జరుగుతుంది. త్రిష..అనుష్క సైతం ఈ విషయంలో పోటీ పడ్డవారే. తల అజిత్ హీరోగా నటించిన -ఎంతవాడుగానీ- సినిమాలో త్రిష, అనుష్క హీరోయిన్లగా నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ సమయంలో? ఆ భామలిద్దరి మధ్య నువ్వా? నేనా? అన్న రేంజ్ లో మాటల యుద్ధమే జరిగింది.అజిత్ తో కాంబినేషన్ సన్నివేశాల విషయంలో తలెత్తిన వివాదం ఇప్పటికీ కొనసాగుతుంది. తారసపడితే ఇద్దరు ఇప్పటికీ మాట్లాడుకోరు. ఓ స్టార్ హీరోతో ఇద్దరు పేరున్న భామలు సమాన పాత్రలు పోషిస్తే ఈ రకమైన వివాదాలు తెరపైకి వస్తుంటాయి. ఇంకొంత మంది ఇన్ సెక్యూర్ గానూ ఫీలవుతుంటారు. తాజాగా ఇదే ప్రశ్న సాక్షి వైద్య ముందుకెళ్లింది. యంగ్ హీరో శర్వానంద్ హీరోగా -నారీ నారీ నడుమ మురారీ- సినిమా లో సయుక్తామీనన్, సాక్షి వైద్య హీరోయిన్లగా నటిస్తున్నారు. ఈ క్రమంలో సాక్షి ముందు ఆ క్వశ్చన్ రెయిజ్ అయింది.దీనికి సాక్షి చక్కటి సమాధానం ఇచ్చింది. సినిమాలో తనతో పాటు మరో నాయిక ఉందనే అభద్రతా భావం గానీ, తెరపై ఎవరు ఎక్కువ సమయం కనిపిస్తారు? హీరో సరసన ఎవరి పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది? ఇలాంటి భయా లేవి తనకు లేవంది. ఇలాంటి వాటిని ఎంత మాత్రం బుర్రలోకి రానివ్వనంది. సంయుక్తా మీనన్ సహా మిగతా నటీనటులతో కలిసి ఎంతో సరదాగా పని చేసానంది. -ఆ అనుభవాలు మాత్రమే గుర్తుంచుకుంటాను. సినిమాలో ఒకరు ఎక్కువ? మరొకరు తక్కువ? అన్న ఆలోచన ఇంత వరకూ ఎప్పుడూ రాలేదంది.అలా కూడా ఆలోచిస్తారా? అన్న ఆలోచన కూడా తనలో ఎప్పుడూ కలగలేదంది. తాను ఏ విషయాన్ని అయినా పాజిటివ్ గా తీసుకుంటానని..తలకెక్కించుకుని వాటి గురించి ఎక్కువగా ఆలోచించే అలవాటు చిన్న నాటి నుంచి లేదంది. అలాగే దర్శకులపై రకరకాల ఒత్తిళ్లు ఉంటాయి. కానీ ఈ సినిమా దర్శకుడు రామ్ అబ్బరాజ్ మాత్రం ఎప్పుడూ నవ్వుతూనే కనిపించేవారంది. దీంతో తమ పని కూడా ఎంతో సులభంగా పూర్తయిందని తెలిపింది.

# నేడు థియేటర్లలోకి ది రాజాసాబ్ మూవీ

## ప్రభాస్ అభిమానులకు సంక్రాంతి పండగ




మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ చేస్తూ వచ్చానని మార్పు కోసమే 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేశానని అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ఇది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషించారు. సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నేడు సినిమా విడుదల కానుండడంతో థియేటర్ల వద్ద ప్రభాస్ అభిమానుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా 'స్పిరిట్' డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగాతో ప్రభాస్, కథానాయికలు ముచ్చటించారు. సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒక తరహా కథలకు అలవాటు పడిన హీరోలు అంత త్వరగా మార్పును కోరుకోరని, 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేయడానికి కారణం ఏంటని ప్రభాస్‌ను సందీప్ అడిగారు. అందుకు ఆయన స్పందిస్తూ.. 'నా కెరీర్ మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ ఎక్కువగా చేశా. ఒకే జానర్ ఫిల్మ్స్ చేసి బోర్ కొట్టేసింది. ఆ మార్పు కోసమే 15ఏళ్ల కిందట 'డార్లింగ్' చేశా. 'ఇది వర్కవుట్ అయ్యే సినిమా కాద'ని అందరూ అన్నారు. కానీ, బాగా ఆడింది. ఇప్పుడు భారతీయ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయాలి. అందుకే ఇది ప్రయత్నించా. ఇది బామ్మ-మనవడి కథ. ఇందులో బామ్మ భర్త విలన్. అనుకోని పరిస్థితుల్లో ఆ పాడుబడిన మహల్‌కు వెళ్లాల్సి వస్తుంది. అది ఎందుకనేది సినిమా చూడాలి. ఇందులో 'ది రాజాసాబ్'గా నటించేది నేనే. సినిమా ప్రారంభ సమయంలో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. చివరకు 'ది రాజాసాబ్' ఓకే చేశాం'అని ప్రభాస్ చెప్పారు. ఈ సందర్భంగా 'స్పిరిట్' మూవీ పోస్టర్ గురించి చర్చ జరిగింది. 'బాహుబలి' చేసిన ఒక హీరోను ఎలా ప్రజెంట్ చేయాలా? అని చాలా ఆలోచించి ఇప్పుడున్న లుక్‌ను విడుదల చేశాం. ప్రభాస్ చేతిలో ఉన్న గ్లాస్ గురించి సోషల్‌మీడియా బాగానే చర్చ జరిగింది. అది ఒక లీటర్ బాటిల్. ఆయన చేతిలో అది గ్లాస్‌లాగానే కనిపిస్తుంది. ఆ సీన్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. పోస్టర్‌లో ఎక్కువగా తెలుపు మాత్రమే హైలైట్ అయింది. అందుకే మద్యం ఉన్న బాటిల్ అందరి దృష్టిలో పడిందని సందీప్‌రెడ్డి సమాధానం ఇచ్చారు.

# మెగా 'హుక్ స్టెప్'తో పెరిగిన హైప్..

## కొత్త పాటతో దుమ్మురేపిన చిరంజీవి




మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్‌ల అరుదైన కలయికలో వస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రం సంక్రాంతి రేసులో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా విడుదలైన 'అల్టిమేట్ మెగా స్వాగ్ణ హుక్ స్టెప్ సాంగ్ ఈ హైప్‌ను మరింత పెంచింది. ఈ పాటలో మెగాస్టార్ తనదైన స్టైల్, స్వాగ్‌తో అదరగొట్టడంతో సినిమాపై ఆసక్తి తారాస్థాయికి చేరింది.తాజాగా విడుదలైన ఈ పాటలో చిరంజీవి స్టైలిష్ లుక్, ప్రత్యేకమైన కాస్ట్యూమ్స్‌తో కనిపించారు. వయసు కేవలం సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ, ఆయన ప్రదర్శించిన ఎనర్జీకి అభిమానులు ఫిదా అవుతున్నారు. సింపుల్‌గా, ట్రెండీగా ఉన్న హుక్ స్టెప్‌కు థియేటర్లలో అదిరిపోయే రెస్పాన్స్ ఖాయమని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. బాబా సెహగల్ గాత్రం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ఒక నాస్టాల్జిక్ ఫీల్‌ను అందిస్తోందని సంగీత ప్రియులు ప్రశంసిస్తున్నారు.ఈ చిత్రంలో విక్టరీ వెంకటేశ్ దాదాపు 45 నిమిషాల నిడివి ఉన్న కీలక పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. చిరంజీవికి వీరాభిమాని అయిన దర్శకుడు అనిల్ రావిపూడి, ప్రతి సన్నివేశంలోనూ మెగా బాస్‌కు అదిరిపోయే ఎలివేషన్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. s

# ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్- త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. . త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎందుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశి. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ - త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.